విగ్రహప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పూజలు

పల్పనూర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, డిసెంబర్15 : హత్నూర మండలం పల్పనూర్‌లో ఆదివారం పార్వతీసహిత రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం దేవతా మూర్తుల విగ్రహాలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేశారు. ఆలయం వద్ద పలువురు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో మాజీ స రపంచ్ బంటుశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, సురేశ్ గౌడ్, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో..

రామచంద్రాపురం, డిసెంబర్15 : దత్తజయంతి సందర్భంగా ఆదివారం భారతీనగర్ డివిజన్‌లోని ఓల్డ్ ఎంఐజీ, భెల్, తెల్లాపూర్‌లో ఉన్న సాయిబాబా ఆలయాలను విద్యుత్‌లైట్లతో అలంకరించి సుందరంగా ముస్తాబు చేశారు. పూజారులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, నాగేందర్‌యాదవ్ సందర్శించి పూజలు చేశారు. మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, నాగేందర్‌యాదవ్

వైభవంగా మల్లన్న జాతర

మల్లన్నస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మల్లన్నస్వామికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, డిసెంబర్ 15 : నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామంలో ఆదివారం మల్లన్న జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లన్న కల్యాణోత్సవం, బండిశిడి కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, కేసీఆర్ సినిమా కథానాయకుడు రాకేశ్ తదితరులు ఉత్సవాల్లో పాల్గొని మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఉత్సవాలకు హాజరైన హీరో రాకేష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న లీఫ్ ఆర్టిస్ట్ శివ కుమార్

అండర్ 14 క్రికెట్‌కు పటాన్‌చెరు విద్యార్థుల ఎంపిక

సూరజ్ ప్రసాద్

సూరజ్ ప్రసాద్

పటాన్‌చెరు, డిసెంబర్ 15 : ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14క్రికెట్ జట్టుకు పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా క్రికెట్ జట్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక శిబిరంలో పటాన్‌చెరు డివిజన్ ఏపీఆర్ కాలనీకి చెందిన శ్రీజన్‌రెడ్డి, సూరజ్ ప్రసాద్ ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. పటాన్‌చెరు నుంచి ఇద్దరు జిల్లా జట్టుకు ఎంపిక కావడం పై పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

మహా సభలను విజయవంతం చేయాలి

జహీరాబాద్, డిసెంబర్ 15 : సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ కోరారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో మెగా ఇంటింటి క్యాంపెన్‌ను నిర్వహించి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అవినీతిలో కూరుకుపోయాన్నారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం సీపీఎం పోరాడుతుందన్నారు. సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా నిర్వహించనున్న సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలకు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. సీపీఎం నాయకులు సలీమొద్దీన్, తిరుపతి, రాజేశ్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్

వివేకానంద విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

గుమ్మడిదలలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, డిసెంబర్ 15 : స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూమిపూజ చేశారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో ప్రాథమిక పాఠశాల సమీపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, జిల్లా నాయకుడు మందభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ మొగులయ్య, దేవేందర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, నాయకులు సంయుక్తంగా స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి12న స్వామి వివేకానంద జయంతి రోజు ఈవిగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జయంతిని పురస్కరించుకొని యువకులకు వాలీబాల్, కబడ్డీ మొదలగు ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. యువజన వారోత్సవాల్లో భాగంగా సంక్రాంతి పండుగకు ముందు రోజు యువకులకు క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. నాయకులు సూర్యనారాయణ, ఉదయ్ కుమార్, వాసుదేవారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వణికుస్తున్న చలి

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు కోహీర్‌లో 6.8, న్యాల్‌కల్‌లో 6.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- బయటకు వెళ్లేందుకు జంకుతున్న ప్రజలు, వాహనదారులు

జహీరాబాద్, డిసెంబర్ 15 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మండలాల్లో చలి తీవ్రత మరింత పెరుగుతోంది. ఆదివారం జిల్లాలోనే కోహీర్‌లో 6.8 డిగ్రీల కనిష్ట ఉషోగ్రత నమోదై మొదటి స్థానంలో ఉండగా, న్యాల్‌కల్‌లో 6.9 డిగ్రీల కనిష్ఠ ఉషోగ్రత నమోదై రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ఎనిమిది స్థానంలో కోహీర్, తొమ్మిది స్థానంలో న్యాల్‌కల్ నిలిచాయి. ఆతర్వాత జిల్లాలో జహీరాబాద్ మండలం మల్చేల్మాలో 8.3, ఆల్గొల్‌లో 8.6, జహీరాబాద్‌లో 9.1, సత్వార్‌లో 9.2, కోహీర్‌లోని దిబ్బలో 9.4 మొగుడంపల్లిలో 9.7, ఝరాసంగంలో 10.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఎముకల కొరికే చలితో ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉదయం వివిధ పనుల నిమిత్తం వెళ్లే కూలీలు, రైతులు, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు జంకుతున్నారు. చలి తీవ్రతతో కొందరైతే తెల్లవారినా దుప్పట్లను విడవక, మంట, ఎండ కాపునకు ఆశ్రయిస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతుండడంతో సాయంత్రం 4 గంటలకే ప్రజలు ఇళ్లలోకి చేరుకుంటున్నారు. వాహనాలపై దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వాహనచోదకులు సహసించడం లేదు. అత్యవసరం ఉంటేనే హెల్మెట్, జర్కిన్, గ్లౌస్‌లను వేసుకొని జాగ్రత్తగా వెళ్తున్నారు. గతేడాది కంటే ఈ సారి చలి తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు వాపోతున్నారు. చలి మంటల ముందు కూర్చునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని పలువురు అభిప్రాయపడున్నారు. చలి మంట వద్ద ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. పొగకు కండ్లు తిరిగి పడిపోయే ప్రమాదముంటుంది. ఒక్కోసారి లోబీపీ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దుప్పట్లు కప్పుకొని మంటల వద్ద కూర్చుంటే ఒక్కోసారి అవి అంటుకొని ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయన్నారు. మరికొందరూ మంచాల కింద నిప్పులు పెట్టుకొని పడుకు కోవడం మంచిది కాదని పేర్కొన్నారు. జిల్లాలో 24 చోట్ల ఆరెంజ్, 20 చోట్ల ఎల్లో అలర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ, ప్రజలను అప్రమత్తంగా ఉండామని హెచ్చరించింది.

ఆదివారం జహీరాబాద్‌లో చలి మంటలు కాచుకుంటున్న స్థానికులు

మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందాలి

మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న హైకోర్డు న్యాయమూర్తి మాధవి దేవి

జహీరాబాద్, డిసెంబర్ 15 : కుట్టు శిక్షణతో మహిళలు అర్థికంగా ఆభివృద్ధి చెందాలని రాష్ట్ర హైకోర్డు న్యాయమూర్తి మాధవిదేవి అన్నారు. ఆదివారం జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్‌లో వివేకనంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా లిమిటెట్ కంపెనీ ఆర్థిక సహకారంలో మహిళ సశక్తికరణ –నైపుణ్యాభివృద్ధి కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుట్టు శిక్షణ ముగింపు పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితం కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను అందజేశారు. వికాస్ సంస్థ చైర్లన్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, రామకృష్ణ మఠం సీనియర్ ప్యాకెల్టీ సత్యనారాయణరావు, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రాఘు, వికాస్‌ట్రస్టు నర్సింహారెడ్డి, జహీరాబాద్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–01లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సిబ్బంది పాల్గొన్నారు.

–జహీరాబాద్, డిసెంబర్ 15

కేసీఆర్ క్రికెట్ టోర్నీ విజేత సత్య 11 టీమ్

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

అమీన్‌పూర్, డిసెంబర్ 15 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో కేసీఆర్ క్రికెట్ టోర్నీని వారం రోజులపాటు నిర్వహించారు. ఈ టోర్నీలో 60 క్రికెట్ జట్లు పాల్గొనగా, అందులో చివరి రోజు ఆదివారం ఫైనల్స్ రసవత్తరంగా సాగింది. హోరాహోరీ పోటీల్లో చివరగా విన్నర్‌గా సత్య 11 టీమ్ నిలిచింది. అందుకు జట్టు సభ్యులకు రూ. 70 వేల నగదును మాజీ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. రన్నర్‌గా అయిలాపూర్ వారియర్ టీమ్ గెలుపొందింది.రూ. 30 వేల నగదుతో పాటు కప్‌ను అందుకున్నారు. బహుమతులను అందజేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతో పాటు శారీరక దారుఢ్యం పెంచుతాయని అన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

వంటశాలకు విరాళం

మారనాత చర్చికి విరాళాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

పటాన్‌చెరు, డిసెంబర్ 15 : పాటి గ్రామ పరిధిలోని మరనాత చర్చిలో వంటశాల నిర్మించేందుకు పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రూ. 6 లక్షలను విరాళంగా ఇచ్చారు. ఆదివారం పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలోని పాటి కమాన్‌వద్ద ఉన్న మరనాత చర్చి పాస్టర్ భాస్కర్‌రావుకు నగదును అందజేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్పొరేటర్‌ను ఆశీర్వదించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలో వంటశాల ఏర్పాటుకు అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు లలితా సోమిరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా గ్రూప్-2

- సంగారెడ్డి జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు
- మొదటి పరీక్షకు 48 శాతం.. రెండో పరీక్షకు 47.4 శాతం హాజరు

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్–2 పరీక్షలు జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. గ్రూప్–2 పరీక్షల నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్, పయనీర్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్ఎన్ఆర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణకు పాటిస్తున్న నిబంధలను ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

పరీక్షలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

మొదటి రోజు పరీక్షలో భాగంగా ఉదయం జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 48 శాతం అభ్యర్థులు హాజరు కాగా, మధ్యాహ్నం జరిగిన పేపర్–2 పరీక్షకు 47.4 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. సోమవారం రెండో రోజు నిర్వహించనున్న సెషన్–3, సెషన్–4 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

హాల్ నెంబర్లను చెక్ చేసుకుంటున్న అభ్యర్థులు

పరీక్ష రాసేందుకు వస్తున్న అభ్యర్థి

పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్లను తనిఖీ చేస్తున్న అధికారులు

చౌకిమఠం కార్యవర్గం ఎన్నిక

సదాశివపేట, డిసెంబర్ 15 : పట్టణంలోని వీరశైవ సమాజం చౌకి మఠం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం, కోశాధికారిగా పులుమామిడి వీరేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చీల మల్లన్న మాట్లాడుతూ వీరశైవ సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సమాజం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు బోడగామ శ్రీశైలం, రాములు, బస్వరాజ్, కోవూరి విజయ్ కుమార్, ఫరీద్‌బాబా, సుధాకర్, నాగన్న, కిరణ్‌కుమార్, చందుస్వామి, నాగిశెట్టి, ఈశ్వర్, రాచన్నస్వామి, మహేశ్, మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఢీకొని ఒకరి మృతి

పుల్కల్, డిసెంబర్ 15 : చెట్టుకు ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని సింగూరు ప్రాజెక్టు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివపేట పట్టణానికి చెందిన విశాల్, సాయి ఇద్దరు బైక్‌పై సింగూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో సదాశివపేట వైపు వెళ్తున్న క్రమంలో ప్రాజెక్టు సమీపంలోకి రాగానే మలుపు వద్ద అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టారు. విశాల్, సాయి కాల్వ లో పడిపోయారన్నారు. సమాచారం మేరకు సంఘటనా స్థలంలోనే విశాల్ మృతి చెందగా, సాయికి తీవ్రగాయాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు.

వెంకటాపూర్‌లో హైమస్ట్ లైట్లు ప్రారంభం

కోహీర్, డిసెంబర్ 15 : మండలంలోని వెంకటాపూర్ గ్రామ మెథడిస్ట్ చర్చి సమీపంలో ఆదివారం హైమస్ట్ లైట్లను ప్రారంభించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన హైమాస్ట్ లైట్లను వారు భిగించారు. చర్చి సమీపంలో ఏర్పాటు చేయడంపై కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు రత్నం, బాల్‌రాజ్, నర్సింహులు, జగన్, బాగయ్య, జైపాల్, ప్రశాంత్ ఉన్నారు.

ఉర్సుగోడ పత్రిక ఆవిష్కరణ

గోడపత్రికను విడుదల చేస్తున్న మాజీ ఎంపీపీ, కమిటీ సభ్యులు

కోహీర్, డిసెంబర్15 : కోహీర్ పట్టణంలోని హజ్రత్ మౌలానా మోహీజొద్దీన్ తుర్కి దర్గా ఆవరణలో ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 766వ ఉర్సును విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ, దర్గా కమిటీ అధ్యక్షుడు శౌకత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎజాజ్ బండారీ కోరారు. ఆదివారం దర్గా ఆవరణలో ఉర్సుకు సంబంధించిన గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శాకీర్ అలీ, తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

శిబిరంలో పాల్గొన్న డీఎస్పీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్

అమీన్‌పూర్, డిసెంబర్ 15 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండే మార్కెట్‌లో శ్రీ వేద సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాన్యులకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభి నందయమన్నారు. నిర్వాహకులు సుధాకర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండెక్కిన కోడి గుడ్డు..!

జహీరాబాద్, డిసెంబర్ 15 : కోడి గుడ్డు ధర కొండెక్కింది. గుడ్డు ధర భారీగా పెరిగింది. చిల్లర ఒక్కొ కోడి గుడ్డు రూ.7 నుంచి రూ.7.50 పలుకుతుంది. హోల్‌సెల్‌లో అయితే ఒక్కో గుడ్డు రూ. 6.50 పలుకుతుంది. 30 గుడ్లు గల ట్రే ధర రూ. 195కు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వంద గుడ్లకు హోల్‌సెల్‌లో ఫారం ధర 650 ఉండగా, మార్కెట్‌లో వంద గుడ్లకు రూ. 650 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. రిటైల్ ధరలు మరింత పెరిగి వంద గుడ్లు రూ. 700కి చేరింది. రోజురోజుకూ చలి తీవ్రత పెరిగిపోవడంతో వేడి కోసం గుడ్లను ఎక్కువగా తింటారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉత్తరాది నుంచి చలిగాలులు ఎక్కువ వీస్తుండడంతో కోడి గుడ్ల విక్రయాలు పెరిగిపోయన్నారు. ఈనెలలో క్రిస్మస్, ఆ తర్వాత నూతన సంవత్సరం వేడుకలు రావడంతో కేక్ తయారీకి బేకరి వ్యాపారస్తులు గుడ్లను ఎక్కువ వినియోగించున్నారు. ఇప్పటి నుంచే కేక్‌ల కోసం బేకరీలకు ప్రజలు అర్డర్ చేస్తున్నారు. అందుకే కోడి గుడ్ల గిరాకీ పెరుగుతున్నట్లు చెబుతున్నారు. రోజురోజుకూ కోడి గుడ్ల ధరలు పెరిగిపోతుంటే.. చికెన్ ధరలు మాత్రం సాధారణంగానే ఉన్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్ లెస్ చికెన్ ధర రూ. 230 వరకు పలుకుతుంది. కానీ కోడి గుడ్ల ధరలు మాత్రం పెరిగిపోతున్నాయి.

జహీరాబాద్‌లో ఆటోలో కోడి గుడ్లను తీసుకువచ్చి దుకాణదారులకు విక్రయిస్తున్న రిటైల్ వ్యాపారస్తులు